# ప్రజాపాలన దరఖాస్తులు ఉచితంగా పంపిణీ

- జిరాక్స్ సెంటర్లకు వెళ్లి ఇబ్బందులు పడొద్దు
- జోనల్ కమిషనర్ మమత

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 29 : ప్రజా పాలన కేంద్రాల వద్ద గ్యారంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని.. ఎవరూ జిరాక్స్ సెంటర్లకు వెళ్లి ఇబ్బందులు పడొద్దని కూకట్‌పల్లి జోన్ కమిషనర్ వి.మమత అన్నారు. శుక్రవారం జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జోన్ పరిధిలో వార్డుకు 4 కేంద్రాల చొప్పున 88 కేంద్రాలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద ప్రజలకు ఉచితంగా దరఖాస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీరణ ఉంటుందని ఫుడ్ సెక్యూరిటీ కార్డు లేనివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. దళారులు, ఇతరుల మాటలు నమ్మి మోసపోవద్దని.. పేదలంతా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



కేపీహెచ్‌బీ కాలనీలోని దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న జడ్సీ మమత

**సద్వినియోగం చేసుకోండి..**

ప్రజా పాలన కేంద్రాలో పేదలందరూ దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందాలని కార్పొరేటర్ పగుడాల శిరీషా బాబూరావు అన్నారు. శుక్రవారం వివేక్‌నగర్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. కాలనీలు, బస్తీలలో నివసించే పేదలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, భాస్కర్‌రావు, బండి సుధ తదితరులున్నారు.

## కుత్బుల్లాపూర్‌లో రెండోరోజు 38,342 దరఖాస్తుల స్వీకరణ

దుండిగల్, డిసెంబర్29: అభయహస్తం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియ శుక్రవారం రెండవరోజు కొనసాగింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజల నుండి తొలిరోజు మొత్తం 20 వేల96 దరఖాస్తులు రాగా రెండవ రోజు శుక్రవారం 38,342 దరఖాస్తులు వచ్చాయి. నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలోని 8 డివిజన్లలో 32 దరఖాస్తు కేంద్రాలను ఏర్పాటు చేయగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్‌కు ఒకటి చొప్పున 33 కేంద్రాలు, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో 28 కేంద్రాలు, కొంపల్లిమున్సిపాలిటీ పరిధిలో 18 కేంద్రాలను ఏర్పాటు చేసిన విషయం విధితమే. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు గాజులరామారం సర్కిల్ పరిధిలో 15,888, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో 13,550, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3,593, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో 3561, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో1750 దరఖాస్తులు అధికారులకు అందాయి. దీంతో రెండు రోజులల్లో మొత్తం 58,438 కుటుంబాలు వివిధ పథకాలకు దరఖాస్తులను అధికారులకు అందజేశారు. మొదటి రోజుతో పోలిస్తే రెండోరోజు 18,246 దరఖాస్తులు అధికంగా వచ్చాయి.



నిజాంపేట్ కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో ఓ మహిళ నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

## ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, డిసెంబర్ 29 : ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయనున్నట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరీ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ ప్రజలు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీ సాధించి పెట్టారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌చారీ, ఆనంద్, ప్రసాద్, రాజగోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, గణేశ్, బీఆర్ఎస్ నాయకులు బల్వంత్‌రెడ్డి, కర్రె జంగయ్య, మహిపాల్‌రెడ్డి, ఖదీర్, జాంగీర్, బుర్రి యాదగిరి, చందు యాదవ్, పోచయ్య, రాజుగౌడ్ పాల్గొన్నారు.



కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్

## అయ్యప్పపడి పూజలో ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ పేజ్-2 లోని రింగ్‌రోడ్డు వద్ద శుక్రవారం జరిగిన అయ్యప్పస్వామి పడి పూజ మహోత్సవంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొన్నారు. దేవరకొండ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



– దుండిగల్,డిసెంబర్29

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



వివేకానందనగర్ డివిజన్ పటేల్‌కుంట పార్కులో ఓపెన్ జిమ్ సహా ఇతర పనుల పురోగతిని కార్పొరేటర్ రోజాదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుందరీకరణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులలో వేగం పెంచాలని రోజాదేవి పేర్కొన్నారు.

– మియాపూర్,డిసెంబర్ 29

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాలానగర్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, జీడిమెట్ల సీఐ వెంకట్‌రెడ్డి

దుండిగల్,డిసెంబర్29:నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బాలానగర్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీడిమెట్ల సీఐ వెంకట్‌రెడ్డితో కలిసి ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని విమానాశ్రయానికి వెళ్లే వారిని తప్ప ఔటర్‌రింగ్ రోడ్డుపై ఇతర వాహాణాల రాకపోకలను నిషేదిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బాలానగర్ జోన్ పరిధిలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్4(మల్లంపేట్), ఎగ్జిట్5 (దుండిగల్)లను 31వ తేదీ రాత్రి 8గంటల నుండి జనవరి 1వరకు మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల కోసం 31వ తేదీన రాత్రి 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. అర్ధరాత్రి బైక్‌ర్యాలీలు నిర్వహించినా, టపాసులు పేల్చినా కేసులు నమోదు చేస్తామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్,డిసెంబర్29: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువజన సంఘాలు, కాలనీ సంక్షేమసంఘాల ప్రతినిధులు శుక్రవారం శంభీపూర్ కృష్ణను ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ బస్తీలు, కాలనీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.



కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను కలిసిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

## వైన్స్ తొలగించాలని ఫిర్యాదు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 29 : కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో ఇండ్ల మధ్యనున్న సాయిబాలాజీ వైన్స్‌ను తొలగించాలని కోరుతూ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలంతా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో ఎల్ఐజీ 1/1లో ఏర్పాటు చేసిన వైన్స్‌షాప్‌తో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. హౌసింగ్‌బోర్డుకు కేటాయించిన 350 గజాల స్థలంలో పోచమ్మ దేవాలయం ఉందని.. దేవాలయం ప్రహరీని ఆనుకుని వైన్స్‌ను ఏర్పాటు చేశారన్నారు. వైన్స్‌లో తాగుబోతులు స్థానికంగా నివసిస్తున్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని.. నిత్యం గొడవలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వైన్స్‌ను మూసివేయాలని కోరుతూ 100 మంది స్థానికులు సంతకాలు చేసి సీఎం, అధికారులకు ఫిర్యాదు చేశారు.

### ప్రకటన

**మహారాజశ్రీ పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో**
**ఓ.యస్. నెం. 264/2022**

**బిట్వీన్:-**
**కత్తెరపు వెంకటేశ్వర్ రెడ్డి** ... వాది
**ఎదిరి**
**యామని ఆనంద్ బాబు** ...ప్రతి వాది

ప్రతివాది: **యామని ఆనంద్ బాబు, తండ్రి: నరసింహారావు, నివాసము:** ప్లాట్ నెంబరు: 502, హరి హర హబిటెట్ అపార్టుమెంటు, అపర్లఫారడైజ్ రోడ్డు, 40 ఫీట్స్ రోడ్డు, రోడ్డు నెం. 1, క్రాంతి నగర్, బచ్చుపల్లి (బాచుపల్లి), హైదరాబాద్, తెలంగాణ స్టేట్.

పై నెంబరు దావాలో మీకు శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు సదరు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పత్రికా ప్రకటనద్వారా మీకు ఈ నోటీసు ఇవ్వడమైనది. సదరు నోటీసు ప్రకారం ది.12-01-2024 ఉదయము 10-30 గం.లకు శ్రీయుత కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

**(శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**
ఇట్లు,
**సం/- బత్తుల దాసు,**
వాదితరుపు న్యాయవాది,
పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా, ఎ.పి.
సెల్ నెం. 9290527827.

